# హారతులు

పంజాబీ ఆమె సుందరీసింగ్ హైదరాబాదులోనే పుట్టి పెరిగింది మాతృభాష పంజాబీ హైదరాబాదులో పుర్తా అలవడింది. తెలుగు అంటే యిష్టం కట్టూబొట్టూ తెలుగమ్మాయిలాగే చేసుకుంటుంది తెలుగువారి నోములూ వ్రతాలూ పూజలూ మెచ్చుతుంది సత్యనారాయణ వ్రతం చేస్తుంది. పాటరాదుగానీ సులభమైన హారతులు నేర్చుకోవాలని ముచ్చట పడుతుంది. పేరంటానికి వస్తుంది. సెరిమొనీస్ ఫంక్షన్స్, శివరాత్రి అన్నీ యిష్టపడుతుంది. హిందూస్తానీ వచ్చు, తెలుగువారి పూరగాయలు, పచ్చడులు, వడియాలూ తయారూచేయటం నేర్చుకున్నది. ఆవకాయ చాలా యిష్టం నిమ్మపూరగాయ వుసిరికలు కాయలుగా ఆవకాయపెట్టటం, మురబ్బాచేయటం నేర్చుకున్నది,

అమ్మా! సింగమ్మగారు వచ్చారు అంటారుపిల్లలు నవ్వుతుంది. కూచోండి అనేదాకా వారితో మాట్లాడుతుంది.

సోఫాలోకూచోండి అంటూ ఫాన్‌వేశా హాలులోకూచున్నది తెలుగు బాగా అర్ధమౌతుంది కాని నట్టు నట్టుగా యితరభాషలు కలుపుతూ మాట్లాడుతుంది.

నాకు చిన్న ఆర్తీచెపుతానన్నారు చిన్నది చాలు మా బాబు బర్త్‌డే వస్తున్నాది ఆరతిచ్చి పాటపాడాలనివున్నది. ఇన్విటేషన్స్ పంపాను, అన్నది నవ్వుతూ. ఇది వరకు నేర్చుకున్నారే అన్నా నేనుకూచుంటూ.

కృష్ణునిమీదా. రామునిమీదాకావాలి మా అబ్బాయి పేరు కిషేన్‌కుమార్.

హిందీ లిపిలో రాసివ్వనా అన్నాలేస్తూ

ఇవ్వండి థాంక్స్ అడక్కుండా చేసిపెడ్తారు అదీ మీ స్పెషాలిటి, నాకు తెలుగు స్క్రిప్ట్ చదవటంరాదు.

హారతీ అనాలి, ఆర్తీ అంటే వేరే అర్థం రావచ్చు మీరు పలకగలరా. అన్నా[వాత పరికరాలు తెచ్చి కుచున్నా పాట రాస్తూ రెండెసిసార్లు అనమన్నా. అంటువ్నది.

అర్థం చెప్పాలా. మీరే ఫాలో కాగలరా?

అర్థము చెప్పండి అన్నీ అర్థంకావునాకు.

కృష్ణుని మీదచాలా వున్నాయి యెన్నికావాలి.

సులభంగా వున్నది చిన్నది చెప్పండి బై హార్ట్ చెస్తా.

రాగంపేరూ, తాళమూ కావాలా?

అక్కర్లేదు అనవసరం.

టీ బిస్కట్లు తెచ్చి టేబిల్లమీదుంచి మాతెమ్మాయి.

అమ్మా పార్క్ కి వెళ్ళివస్తాము అని వెళ్ళిపోయింది.

ఈపాట కృష్ణలీలలు చిన్నప్పటివి కొసినవర్ణిస్తుంది.

సంతోషం నాకన్ని లీలలూ తెలియవు కొన్నైనా హారతి ద్వారా తెలుస్తాయి.

హారతీ అని వినపడాలా మంగళం అని వినపడాలా?

రెండు రకాలూ కావాలి పార్వతి లక్ష్మి, సరస్వతి మహిషాసురమర్ధని మీదా వుంటే చిన్నవి వ్రాయండి.

అయిదుదాటి వాతావరణం చల్లబడింది చల్లనిగాలి కిటికీలోంచి వస్తున్నది. ఫాన్ ఆఫ్ చేసివచ్చి కూచున్నాది.

జాలమేలచేసెదవో చందహారాతిదేగొనుమా?

బాలాకృష్ణా వీకూయిదీ బాగుగాను యిచ్చెదనూ
నేన్ను బాగ్గుగాను యిచ్చెదనూ
మున్ను శకటాసురుని జంపియున్న వాడా నీవేగదా
యెన్నరాని పనులు చేయుచున్న వెన్న దొంగవయ్యా

ఉండండి జాలమంటే నెట్గాడూ? అనడిగింది కాదు. అలస్యమైందుకు అని అర్థం.

ఐసీ. శకటాసురుడంటే?

మేనమామ ఒక ఎక్స్‌ట్రిమిస్టును పంపాడు. కృష్ణునివల్ల తనకు మృత్యువున్నది గనక వానిని ఎలిమినేట్ చేసిరమ్మన్నాడు. వాడు బండి చక్రంలాగా దొర్లుతూ వచ్చి కృష్ణుని ఢీకొన్నాడు కాని కృష్ణుడు తన చిన్ని పాదంతో తన్నగా వాడే చచ్చాడు.

మన్ను దిన్నావని చునిన్నూ తల్లి శిక్షంపగా
చిన్ని నోరు తెరచి జగమ్ములన్ని చూపిన వెన్నుడా

అన్నీ అంటే గ్లోబ్ అనేనా? అనడిగింది

కాదు యూనివర్సంతానూ. గోళాలూ, స్టార్, గ్రహాలూ అన్నీ అందుకే యశోద ఆశ్చర్యపోయింది.

తృణావర్తుండను అసురుడు సుడిగాలి తోడరాగా అణువై వాని మూపు పైనెక్కి అణగదొక్కిన చిన్న కృష్ణా!

ఈ లీల అసలో సమోజతీనహి,

కంస మహారాజు తన మేనల్లుని మట్టు పెట్టి రమ్మని హ్యూమన్‌బాంబ్‌ని, సూయిసైడల్‌స్క్వాడ్‌లోని వానిని పంపాడు వాడు సుడిగాలి అంటే విర్ల్‌విండ్‌లాగా వచ్చి కృష్ణుని పైకెగ తేసుకుపోయాడు కృష్ణుడు యిసుక రూపంలో వాడి కళ్లల్లో

మీదెక్కి బరువైకిందబడేశాడు హ్యూమన్‌బాంబ్ పేలిపోయి కింద బడిచచ్చాడు,

సుందరిసింగ్ నవ్వింది. బాగా చెప్పారు. రాముని మీదో మరి మరోక్ఖాబు రామ్‌లాల్.

జయ జయ హారతీ రామాతుమారీ
నీలవర్ణముఖ తనుజితమాలా
పీతవసన వైజయంతి మాలా
సీతారమణీ రఘుమనమాయీ॥

అనిపాడుతూ వుంటే తాను రెండెస్లార్లు అన్నది.

శ్రీలక్ష్మిహారతి చేకొనుమమ్మా
మాలేము లెడబాపి పాలింపుమమ్మా
చాలాగాకలుములు సమకూర్చుమమ్మా
కపర్ది మంగళం భవతీ
వాలాయముగ నిన్ను ప్రార్థింతుమమ్మా

లేములు అంటే? అన్నది నోట్ డౌన్‌చేసుకుంటానన్నది. నోట్‌బుక్ పెన్ అందుకున్నది.

పొవెర్టీ పేదరికం.

కలుములు అంటే.

సిరిసంపదలు వెల్త్.

సిరికి సంపదకి డిఫరెన్స్ చెప్పండి.

సిరి అంటే మనీ సంపద అంటే బిడ్డలు యిల్లు పశు సంపద, బంధువులు పాడతూ రాసుకెళ్తున్నది.

వైకుంఠుడే నీకు ప్రియభర్తయంట లోకపావని అయిన గంగాభవానీ, నీకూ పుత్రియంట నీభాగ్యమేమీ.

హరికూతురు గంగయెలా అయిందీ? లక్ష్మికి కూతురెలా అయిందీ? తెలియదు.

హరివామనావతార మెత్తి బలిచక్రవర్తిని మూడడుగుల భూమి దానమడిగాడు యజ్ఞగుండం కట్టుకోవాలిట అడుగు అంటే ఫుట్. మంత్రపూర్వకంగా మూడడుగులిచ్చి కొలవ మన్నాడు బలి, ఒకటి అని తన అడుగుతో భూమి ఆక్రమిం చాడు హరి రెండు అని ఆకాశమాక్రమించాడు. అప్పుడు హరి పాదం బొటన వేలు నుండి వియద్గంగ పుట్టింది ప్రవహించ సాగించి బ్రహ్మ వచ్చి ఆగంగాజలం పట్టుకుని తానునెత్తిన చల్లు కుని అందరినెత్తినా చల్లాడు. అదిపురాణగాథ ఆవిధంగా గంగ హరికి లక్ష్మికీ కూతురైంది.

చాలాబావుంది మైథాలజీ గౌరీ శంఖులమీదాకావాలి.

కర్పూరహారతులివ్వరమ్మా గౌరీశంఖులను నేర్పుతో చేరికొలువరమ్మా అనిపాడుతూ వ్రాస్తూ అనమన్నది.

మంగళంబే శంభురాణీ! మానిని ఓపూవుబోణీ

భృగకుంతలవేణివమ్మా, పుత్తడిబంగారు బొమ్మా నిన్నె నమ్మికొంటినమ్మా! పూర్తి చేసింది.

భృంగకుంతల అంటే.

తుమ్మెదరెక్కలలాగా నల్లని కేశరాశి, నల్లని జుట్టు యవ్వనానికి గుర్తు

గౌరీ హారతిదుగో శ్రీ శివగౌరీహారతిదుగో

సూరివంద్యకౌమార! భవహర
మాతా! కాత్యాయిని నిఖిలభువనేతా
శీతాద్రికి కూరిమ సుతా! ఫాలనేత్రి! భవాని
కళ్యాణి.

సూరివంద్య అంటే:
పెద్దలచే పొగడబడిన

అంగజమదహర! తవజయమంగళం!
సంగవిదూర! భవభంగ! కృపాసాగర!
మంగళరూపా! దవళాంగ! భుజంగవిభూషణ.
గజ అంటే హార్ధీ గదూ! అన్నది తెలిసినట్లు

గజగాదు అంగజ అంటే క్యూపిడ్. మన్మధుడు దేవతలిచే ప్రోత్సహించబడి, శివుని మనస్సు పార్వతిపై లగ్నంచేసి పెళ్లికి మళ్ళించాలని, వారి కుమారుడు కుమారస్వామి పుట్టి పెరిగి తా కాసులుని చంపుతాడు మరెవరివల్లా అవనిగాదు. తాారకఅనేవాడు టైరెంట్ కింగ్, అంగజ అంటే ప్రతిప్రాణికి యవ్వనం రాగానే అందంగా అయి ఆకర్షించి మోహం, కామం కలిగించి సృష్టి చేయాలనే వూహ కలిగిస్తాడు ఇక్కడ మన్మధుడు అయిదుబాణాలూ యెక్కుపెట్టి గర్వపడు తూ, శివుని గెలవాలని వదిలాడు శివుడు, కిందకూర్చుని భక్తితో ఆహరమిస్తున్న పార్వతిని చూస్తున్నాడు, కళ్లురెండు మూసుకున్నాడు అంటే మోహాన్ని జయించాడు కోరికను జయించాడు అని అర్ధంరెండు కళ్లూమూతపడగానే ఆటోమేటిగ్గామూడవకన్ను

తెరుచుకుని అందునుండి ఫైర్‌పుట్టి మన్మదుని దహించివేసింది వాడి మదమడిగింది. శివుడు నిర్మోహి,

వండర్‌ఫుల్ ఇంత డిటెయిల్డుగా నేనిదివరకు వినలేదు. ఇంక మంగళారతులు నేర్వాలి. చాలా పురాణగాధలు తెలుస్తాయి కానివ్వండి మరోటీ అన్నది ఆనందంతో కర్పూరాహారతులివ్వరే కందర్పు నీగన్నయ్యకు కందర్పుడెవరూ వాడు కొడుకెట్లా అయినాడూ

మన్మధుడే హరి సృష్టిచేయుగోరి క్యుపిడ్‌లికన్నాడు. యెన్ని పేర్లున్నాయేం క్యూపిడ్‌కి? అన్నదివినోదంగా చూస్తూ

కందర్పో దర్పకో నంగః కామః పంచశరః స్మరః అని అమరకోశంలో శ్లోకం తెలుగులో యింకా పేర్లున్నాయి తుంటవింటివాడు అనినవ్వింది వ్రాస్తూ.

విడిగా పార్వతి మీద చిన్న పాటకావాలి.

జయజయహారతీ జననీపార్వతీ। శరణుసుధీమతీ శంకరుని ప్రియసతీ॥ అని వ్రాసుకెళ్తున్నది.

అంటే పార్వతీ పరమేశ్వరులకి వెడ్డింగ్ అయిపోయిందన్నమాట సరీగ్గా చెప్పానా అన్నాది నవ్వుతూ.

ఆ. ఆ చెప్పారు.

అమ్మవారికి ఫైటింగ్ స్పిరిట్ వున్న హారతి కావాలి అటువంటిది వున్నదా?

ఉన్నది మహిషాసురాదమనీ! జయ మంగళమిదేజననీ॥ అఘసంఘనాశినీ। ఆశ్రితపోషిణీ। ఘనసౌఖ్యదాయినీ। సారసార

పోషిణీ। వాణీ। శుకపాణీ। శార్వాణీ। శంకరురాణీ। అలికులవేణీరో। పలుకవేలనాపై అలుకయేలనమ్మ ఆదిశక్తి లలితే। గట గటా ప్రాసు కెళ్తున్నది.

ఉండండీ మహిషాసురుడంటే? అసలటివాడున్నాడా। వుంటాడా? వుంటే వాడు దేవితో యుద్ధమెందుకు చేశాడూ? మరో ప్రశ్న సరస్వతీదేవి పేరున్నదే పేరుకాదు? ఈహారతియే ఆకేషన్లో పాడుతారు అని ఆపింది.

పెద్ద ప్రశ్నలేశారు. దసరా వేడుకల్లో పాడతారు. అమ్మ వారి పేర్లు వేరైనా అంతా కలిపి మూలాధార ఆదిశక్తి అని గ్రహించాలి కలశస్థాపనా, సరస్వతీ పూజా. దుర్గాష్టమీ మహానవమీ, విద్యకావాలని సరస్వతిని ఆరాధిస్తారు మహిషాసురుడంటే అవిద్య అంటే అజ్ఞానం మూఢత్వం. అజ్ఞానం వదిలించుకోకపోతే చాలాపొరపాట్లు చేస్తాము క్రైసిస్‌లోకి పోతాము అటు వంటి అవిద్యను అణిచివేసి జ్ఞానమిమ్మని తొమ్మిదిరోజులు పూజిస్తాము తొమ్మిదోరోజు మహిషారుని అణిచివేసింది. అంటే అవిద్యను పోగొట్టిజ్ఞాన మొసగింది పదవరోజు సంతోషంతో పండగచేసుకుంటాము. అదే విజయదశమి పాండవులు అజ్ఞాతవాసంచేయాల్సి వచ్చినప్పుడు, అమ్మవారి కేశమెందుకు వర్ణిస్తారసలు?

మరో సందేహమొచ్చిందే వల్లని విరబోసిన జుట్టు చాలా పెద్దది అంటే సింబాలిజం అన్నమాట విశ్వవ్యాపి ఈసృష్టి అంతా ఆమెదే అని చెపుతున్నాడు కవి. యిది చెప్పనీయండి, పాండవులు దుర్గాదేవిని పూజించి, తమ ఆయుధాలు తెల్లని

వస్త్రంలో చుట్టి శమీవృక్షం మీదదాచి, అమ్మవారితో చెప్పు కున్నారు, అమ్మా! అజ్ఞాతవాసం చేయాలి. ఈఆయుధాలింటే గుర్తింపబడతాము ఇక్కడదాచి వెళ్తున్నాము వరులకాముాలు శవంలాగా కనబడుతుంది. యెక్కి తీయబోతే పాములలాగా లేస్తాయి మేము వస్తేనే ఆయుధాలలాగా అందుతాయి మమ్మల్ని దీవించి పంపు దుర్గాదేవి దీవించి చెప్పింది. మీరే గెలుస్తారు. గుర్తింపబడరు. రాజ్యంపొందుతారు.

దుర్యోధనుడు పంపిన ఒక స్పైయిదంతా చూసివిని దుర్యోధనునితో యీరహస్యం చెప్పాలని వెళ్తుంటే దుర్గాదేవి వాడిని పట్టుకుని నాలిక్కోసి పంపేసింది, ఇంకరాడేమీ చెప్ప లేదు.

దశమినాడు రావణసంహారం జరిగి రావణు నేకూలాడు రావణుడంటే గూడా అజ్ఞానమే. రామచంద్రుడు శ్రీలంకలో అజ్ఞానాన్ని పారద్రోలి జ్ఞానజ్యోతిని వెలిగించాడు |అంధకారాన్ని అవిద్యను తరిమేశాడు అందుక దశమినాడు రావణుని బొమ్మ వెదురుబద్దలతో చేసి పదితలలు పెట్టి, గుడ్డలు కట్టి తగలబెట్ట స్తారు. దాన్ని రామలీలం అంటారు, పిల్లలు విల్లంబులు పట్టు కుని. గురువెంటనడుస్తు యింటింటికీ తిరిగి పప్పుబెల్లాలుతిని విజయగీతం పాడి హరిని కొనియాడి గురువుకి కానుకలిప్పిస్తారు

అమ్మావారు వింధ్యపర్వత సానువులపై స్వేచ్ఛగా విహరిస్తుండగా, శరదృతువునందలి పూర్ణ చంద్రుని వలె ఆహ్లాదం కలిగించగా, అడివిమనిషి మహిషాసురుడు మోహితుడై అహంకరించి, వాడి అహంకారమే వాడి శిరస్త్రాణమే వాడి

అవిద్యను చెపుతుంది, దున్నపోతుకొమ్ములు రెండు వైపులా పొడుచుకొచ్చి వుండెట్లు శిరస్త్రాణం చేసి పెట్టుకున్నాడు.

ఆ సుందరి నన్ను పెళ్లాడుతుందేమో అడిగిరా అని సేవకుని వంపాడు వాడు వెళ్ళి అడిగాడు.

నాతో యుద్ధంచేసి నన్ను గెలవాలి. పెళ్లాడుతాను అన్నది సుందరి.

సన్నగా నాజూగ్గా లలితంగా వున్న అమ్మాయి యుద్ధంలో గెలవటమేమిటి? అసలు ఆయుధం పట్టగలదూ అనుకుని యుద్ధానికి రమ్మన్నాడు అప్పుడావమే అవిద్యమనను మించినశక్తివున్నది అని తెలుసుకోవాలి. దుర్గాదేవి సింహవాహిని అయి పది ఆయుధాలు ధరించి వచ్చింది. కలియబడ్డాడు, టిక్కు చేశాడు శిరస్సుకోసింది. మూడుదైదున్న పోతుగామారి గొప్పబలంతో ఢీకొన్నాడు సింహం గోళ్లతో చీల్చింది కిందబడేసింది దుర్గాదేవి బల్లెంతో పొడిచింది వాడి అజ్ఞానం నశించింది. భుజబలద్దై వీశక్తి ముందు బలాదూర్ అని గ్రహించాడు.

నేను వేరు దైవం వేరు అనుకోటంగూడా అవిద్యే.
నేనే దైవమను కుంటేయేమిటి ఫాయదా?
ప్రాచేతసుడడిగినట్లడుగుతున్నారు? అని నవ్వింది.
యేమిటడిగాడు ప్రాచేతసుడు?

రామ అనరా అని దేవముని నారదుడంటే, అట్లంటే యేటోస్తది? నాకు రాదు అన్నాడు

అంటే నారదుడేమన్నాడు.

యేదో వస్తుందిలే అదంతా నీకెందుకూ? శ్రీ నీమా! అను అని పలకటం నేర్పాడు. రామ శబ్దం పుట్టి పాచేతసుడు విద్యావంతుడై జ్ఞాని అయి రామాయణం కవనం అల్లి గానం చేసి యితరులకు నేర్పాడు చాలా పెద్దదేవచ్చింది ఖ్యాతి అలాగే నేనే దైవము అనుకుంటే దైవత్వం వసుంది కరవున్ని అదిచి వేయటం ప్రజా సేవచేయటం, డాన్ బ్రాడెన్ని పై కితేవటం చేతనౌతుంది మదర్ థెరసా చూడండి తానేదైవం అని నమ్మింది నేమ్ అండ్ ఫేమ్ నోబెల్ బహుమానం గూడా వచ్చింది దైవం లాగా అవతారం చాలించింది.

చాలా విన్నా నివాళ సులభమై మంగళం కావాలి.

జయ మంగళం శుభమంగళం నందనందనా

నీకు మంగళం అని వ్రాస్తున్నది.

అదిబాగుంది చివరికి పాడేదున్నదా?

నీనామా రూపములకు నిత్యజయమంగళం రామ!

పవమానా సుతుడుబట్టి పాదారావిందములకు!

పాదాలకివ్వరే హారతి అని నవ్వింది శిష్యురాలు.

సరీగ్గా అర్థంగాలేదుమీకు అరవిందములకు రాముని ముఖం చేతులు, పాదాలు రూపం అన్నీ కలువపూవులాగా రేకులలాగా కోమలంగా అందంగా వుంటాయని తులసీదాస్ గానం చేశాడు రాముడు విశ్వవ్యాపి. మధ్యాన్న సూర్యుడు వెలుగుతున్నప్పుడు చూస్తే, సూర్యునికి అవతల నీలంగా కోమలంగా మనోహరంగా కనిపిస్తుంది. అలగే, కొండమీద నిలబడి చూస్తే, సముద్రంలో వినీలకాశం ప్రతిబింబిస్తూ నీలంగా సౌన్దర్యంగా కనబడుతుంది అంతటా నిండివున్న వానిని సము

ద్రంపై చూడగలుగుతున్నారు. అతడు గంభీరుడు ఆయన హృదయం అగాధం థాంక్స్ చాలా తెలియజెప్పారు హరతుల వల్ల లాభించింది. అసలు హరతు లెలాపుట్టాయి చెప్పగలరా?

డిప్రెషన్ వచ్చినప్పుడు, జీవికీ, తిండి పనులూ వుండవు హైక్లాస్‌కవులు, చేతనైనకవిత్వంతోనే జీవితసంపాయించాలానీ, తగనిపనులు చేయలేక గాబా చదివివున్నారు గవక, స్త్రీలకోసం నోములూ వ్రతాలూ కనిబెట్టి మంగళాచరణం నేర్పారు పురాణ గాథలతో నిండిన హరతులు, దేవునిపైనా, దేవిపైనా అల్లినేర్పారు. అలాహరతులు భజనచివరగూడా పాడెవారు.

చాలా అల్లారా అవీచావుంటాయా?

కవిపూరికే వుండలేదు అవీ అల్లారు దేశపరిస్థితి పరిపాలన జాతీయోద్యమం సరళంగా అల్లారు.

వ్రాయక్కర్లేదు మిమింగ్ చెప్పక్కర్లేగువూరికే కాసినిపాడి వినిపించండి తీయని మూర్ధవమైనగొంతు మిది అని పొగడింది శోభిత.

థాంక్స్. వారిని వ్రిజాకవులంటారు.

ఓభరతమాతా నీకుయింతా వ్రితిభతెనీ గతిగల్గెనా

సూర్యచంద్రులు మెరయుచున్నా. చుకటిలన్నీ మొగుచునా్న అంధకారము మాదుపాలాయే, మాబుద్ధిహీనత చాపుంది మరోటి?

ఈస్టిండియా కంపెనీమీద రెండు వందలేండ్ల కింద భరత మాతా కుంపినోడువచ్చాడె భరతమాతా?

ఇంకోటి

తెల్లవారిపాలన నిరసిస్తూ, మాకొద్దీ తెల్లదొర తనమూ యీమాయవరకాబిరూపూకెందు కొచ్చేనమ్మ ఉప్పు పన్నేసి కళ్లు కప్పేశాడమ్మా ఒప్పుకోమంటేయిక తప్పదు జైలంటాడు,

వద్దేవద్దే అమ్మా! మూడు రంగులజండా చూసి మొత్తు కుంటాడమ్మా! నెత్తికొట్టుకుండమ్మా దండిసత్యాగ్రహం జరుగు తుండగా పాడారు. అలాగేనిర్వేదంపొంది పాడాడు యేమి జన్మం బేమిజీవనమూ! అమ్మజోతి అనచు మ్రొక్కెడు అము దపు దీపములు పోయీ కళ్లుబోయెడు కిరసనాయిలు కటకటా మనపాలబడియెను

చాలా నేర్చారు. మర్చిపోలేదు పాడుతుంటూ వుంటారా? అని కుతూహలంతో అడిగింది.

లేదు మరీబాల్యంలో నేర్చగదూ మనస్సుకి హత్తుకు న్నాయి. ప్రింట్‌లాగా. వీరగాథల్లా దేశనాయకుల మీదా గూడా నేర్చారా?

నేర్చాను అవన్నీ వినిపిస్తే చాలా టైం పడుతుంది యేదు న్నరయింది, పిల్లలు వస్తారు భోజనం వేళ.

అవును నేను గమనించలేదు. పోనీ బిగిస్ చేసి ఆపే యండి పోతా రాత్రికినేను చాలా చెయును.

బాపూ మీద హారతి

మహాత్మగాంధికి సోదరిమణులు మంగళహారతియనరే కదురును తవ్వము కదలేచోటను కరవేలేదని పల్కెన్ స్వరాజ్య

వాంఛను నిరాటంకముగ పరదేశమునకు తెల్పెన్, భరత భూమిస్ జననమొందెన్

కొల్లాయిగట్టితేనేమీ మాగాంధి మాలడై మెలిగితేనేమీ, చకచకనడిస్తేను జగతి కంపించేను.

వండంటి మోము పై బ్రిహ్మ తేజస్సూ వలుకు వలికితేను బ్రిహ్మవాక్కేను

బోసినోర్వి ప్పితే వరహాల మెలకలే కొల్లాయిగట్టితే

గాంధికట్టీముకుక గుడ్డకూ కారణము యోచింపుడీ

గాంధి సత్యాగ్రహమె జీవుల కర్మరహితం నెరుగుడీ

మనసులోనూ ఐకమత్యం బినుమడింపగజేయుడీ

ధనము బిరుదుల్ బుద్ధి దంబనీ దాస్య వృత్తినీ బాయుడీ

ఓట్లకై మీ మానధనముల నోడి పోవగనేలకో

ఓట్లుగెలిచీ దేశమేమి వుద్దరించీనారకో

పోర్‌బందర్ కోమటింట పుట్టినాడోయే పరమేశ్వరుడు జగతీ మెట్టినాదోయ్ బాపున్నాయి. వీరగాథలొచ్చు అంటిరె.

తొమ్మిదొతుందేమో,

రేపు ఆదివారమేగా కొంచెంపాడండీ,

సై సై చిన్నప్పారెడ్డీ! రెడ్డీ! నీపేరేబంగారాల

కడ్డీ! కడ్డీ

మరొకరెడ్డి వలనాటిరెడ్డి.

ఓ! గుఱ్ఱాల గోపిరెడ్డీ దావేపల్లికే దానమైతివా?

శేరు శేరు యెండిముర్గుల్ సేతులాకూ పెట్టుకొనీ కట్టమీదా
వస్తావుంటే కల కటేవను కొంటిరా కొడకా

యింటి పేరు చిత్రంగా వున్నదే.

ఆగోపిరెడ్డి గుఱ్ఱాల్ని కొని పెంచి తర్ఫీదిచ్చి స్వారీ చేసేవాడు, ఆడించేవాడు. అంతఃకలహాలలో మోసంచేసి కాపువేసి కందిచేలో దాగి దూకివచ్చి అతని గుఱ్ఱం పగల్దిటీ కాళ్లు విరక్కొట్టి పడేశారు అతనూపడ్డాడు, చంపేశారు, అతనితల్లి యేక మాత్రిపుత్రునికోసం దుఃఖించింది. ఆమె దుఃఖాన్ని చూడలేక కవి ఆమె కడుపు తీపినిగానంచేశాడు. గోపిరెడ్డిని యేవిధంగాను గెలవలేక, అసూయతో మోసంచేసి చంపారు సీజర్ని సెనేటర్స్ చంపారు చూడండీ అలాగా బైరాగితత్త్వాలు గూడా నేర్చావా, తలూపింది పాడండి విందాము.

చాలాబాగున్నాయి, బాలడ్స్ వింటా మరోమారు, థాంక్స్. అని లేచింది సుందరీసింగ్.

"మనసు గుఱ్ఱమురోలిమదిసీ మనసుకళ్లెము లాగు మడిసీ కళ్లెమ్ము వదిలితే కంచేలోపడరొయి కళ్లుతే లేస్తావు జనుడా! అప్పైన కార్యమోమున్నదిర జనుడా,